వినోదన్న గెలుపే లక్ష్యం

- ఆ దిశగా పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలి
- బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని గడపగడపకూ వివరించి ఓటు అడగాలి
- కార్యకర్తల సమావేశంలో ఎంపీపీ జనగామ శరత్‌రావు

ముస్తాబాద్: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ జనగామ శరత్‌రావు

ముస్తాబాద్ ఏప్రిల్ 21: బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్తా అంకితభావంతో పని చేయాలని ఎంపీపీ జనగామ శరత్‌రావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఆదివారం పార్టీ శ్రేణులతో కలిసి ఏర్పాటు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో పదేండ్లలో అమలు చేసి న సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని గడపగడపకూ వివరించి ఓట్లు అభ్యర్థించాలని కార్యకర్తలకు సూచించారు. మెట్ట ప్రాంతమైన ముస్తాబాద్ మండలానికి కాళేశ్వరం జాలాలతో మండుటెండల్లో సస్యశ్యామలం చేశారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పాలనతో గోదావరి జలాలలో రైతులు రెండు పంటలు పండించారని, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో నాటి పరిస్థితులను గమనించాలన్నారు. పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతుక అయిన వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సమష్టిగా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్ రావు, నాయకులు సర్వర్‌పాషా, బత్తుల అంజయ్య, ఎద్దండి నర్సింహారెడ్డి, చీటి వెంకటనర్సింగరావు, శీలం స్వామి, యాది మల్లేశ్‌యాదవ్, విశ్వనాథం పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండల కేంద్రంలో ప్రచారం చేస్తున్న జడ్పీ కోఆప్షన్ సభ్యుడు, నాయకులు

ప్రశ్నించేగొంతుకను పార్లమెంట్‌కు పంపుదాం

గంభీరావుపేట, ఏప్రిల్ 21: పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతుక అయిన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని జడ్పీ కోఆప్షన్ సభ్యుడు అహ్మద్ కోరారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఇంటింటా ప్రచారం చేపట్టారు. కరీంనగర్ ఎంపీగా ఐదేండ్లలో వినోద్‌కుమార్ తీసుకువచ్చిన నిధులు, అభివృద్ధిపై అవగాహన కల్పించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని వివరిస్తూ వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఓట్లు అభ్యర్థించారు. ఇక్కడ కోఆప్షన్ మండల మాజీ సభ్యుడు అహ్మద్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు వహీద్, నేతలు కుతుబ్, నవాజ్‌ఖాన్, అఫ్సర్ ఉన్నారు.

ఆలయ నిర్మాణంలో వర్గ విభేదాలు

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 21: మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి ఆలయ నిర్మాణానికి సంబంధించి ఆదివారం నూతన కమిటీని ఏర్పాటు చేయగా, ఇరు వర్గాల మధ్య వర్గ విభేదాలు చోటుచేసుకున్నాయి. బీఆర్ఎస్ హయాంలో అప్పటి మంత్రి కేటీఆర్ చొరవతో ₹3కోట్లు మంజూరు కాగా, కాంట్రిబ్యూషన్ విషయంలో కొంత ఆలస్యం కావడం.. అప్పుడే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నిర్మాణం ఆగిపోయింది. అప్పటి సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి సమక్షంలో నూతన కమిటీ అధ్యక్షుడిగా గడ్డం జితేందర్, ఉపాధ్యక్షుడిగా వెంకటేశ్‌గౌడ్‌ను నియమించారు. ప్రభుత్వం మారడంతో కాంట్రిబ్యూషన్ విషయంలో స్పష్టత కరువైంది. ఈ క్రమంలో ఆదివారం గ్రామస్తులు సమావేశమై నూతన కమిటీ అధ్యక్షుడిగా సనుగుల ఈశ్వర్, వైస్ చైర్మన్‌గా ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పోతు ఆంజనేయులు, కోశాధికారిగా బొమ్మకంటి రవీందర్, ప్రచార కార్యదర్శిగా గన్న పద్మారెడ్డిని ఎన్నుకున్నారు. తమను ఎన్నుకొని నెలలు గడవకముందే పక్కనపెట్టడం సరికాదని జితేందర్, వెంకటేశ్‌గౌడ్ ఆరోపించారు.

రాజన్న సన్నిధిలో ప్రముఖులు

వేములవాడ టౌన్, ఏప్రిల్ 21: వేములవాడ రాజన్నను రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ అదనపు డైరెక్టర్ కందిమల్ల లింగయ్య దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. నాగిరెడ్డి మండపంలో అర్చకులు వారిని ఆశీర్వదించి ప్రసాదం అందజేశారు.

రోడ్‌షోకు హాజరైన ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్, పక్కన మాజీ ఎమ్మెల్యేలు రవిశంకర్, రసమయి

స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ తెస్తా

- కాంగ్రెస్‌కు అభ్యర్థులు లేరు.. బీజేపీ అభ్యర్థి చేసిందేమీ లేదు
- కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్
- బోయినపల్లిలో రోడ్‌షో కార్యక్రమానికి హాజరు

బోయినపల్లి, ఏప్రిల్ 21: పార్లమెంట్ ఎన్నికల్లో తనను ఎంపీగా గెలిపిస్తే కేంద్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా.. కొట్లాడి కరీంనగర్‌కు స్కిల్‌డెవలప్ సెంటర్ తీసుకొస్తానని బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. చొప్పదండి మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన రోడ్‌షో కార్యక్రమానికి ఆయన హాజరై, మాట్లాడారు. ఐదేండ్లలో బండి సంజయ్ ప్రజలకు ఒరగబెట్టింది ఏం లేదని, మత రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య చిచ్చుపెడుతున్నారని మండిపడ్డారు. బండి సంజయ్‌కి అభివృద్ధి చేయడం చేతగాక పూటకో మాట.. రోజుకో వేషం వేస్తున్నాడని విమర్శించారు. బండి సంజయ్ అసమర్థతతోనే కరీంనగర్‌కు వచ్చిన ట్రిపుల్ ఐటీని కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు తరలించిందన్నారు. తాను 2014 నుంచి2019 వరకు ఎంపీగా ఉన్న సమయంలోనే మనోహరాబాద్–కొత్తపల్లి రైల్వేలైన్ తీసుకువచ్చానని, రూ.వెయ్యి కోట్లతో కరీంనగర్‌కు స్మార్ట్ సిటీ తీసుకువచ్చినట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటయ్యాయని, ఇప్పటి వరకు కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో ప్రకటన చేయలేదన్నారు.కాంగ్రెస్ అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని, ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి.. ఇప్పుడు అమలు చేయడం లేదన్నారు. యాసంగి పంటకు ₹ 500 బోనస్, రూ.2లక్షల రుణ మాఫీ ఏమైందని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ వచ్చిన నాలుగు నెలల్లోనే రాష్ట్రమంతా కరువు వచ్చిందన్నారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ తెచ్చిన కరువన్నారు. ఎద్దు ఏడిసిన ఎవుసం నిలువదు.. రైతు ఏడిసిన రాజ్యం నిలువదన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్, బీజేపీకి గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, పన్యాల భూపతిరెడ్డి, జడ్పీటీసీ ఉమాకొండయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొండయ్య, వైస్ ఎంపీపీ నాగయ్య, సీనియర్ నాయకులు నాగి శేఖర్, లచ్చిరెడ్డి, భాగ్యలల, మాధవ్, లత, శంకర్, అంజన్‌రావు, డాక్టర్ అమిత్, మల్లారెడ్డి, నాగరాజు, సాగర్, వసంత పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠకు హాజరైన కొండూరి

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 21: దేవునిగుట్టతండాలోని జగదాంబ ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠనోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, నాయకులు కొండ రమేశ్ గౌడ్, గుగులోత్ పెంటయ్య, కళ్యాణ్‌నాయక్, తదితరులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT SIRCILLA.
S.O.P.No. 3 of 2024
Between:-
Bairi Mallesham ....Petitioner
And
Employees Provident Fund Organization Rep. by Accounts Officer (Pension), Regional Office at Karimnagar & others ...Respondents
To
To whom so ever concern
PUBLIC NOTICE
It is hereby notice to all to whom so ever concern, that the petitioner by name Bairi Mallesham s/o late Vasudev filed the above SOP for grant of succession certificate in his favour declaring that the petitioner is entitled to receive the capital amount of Rs.90,000/- and other benefits accrued thereon vide P.F. account No.AP/16352/5825 and P.P.O.No. NZ/KRN/00021999 from the respondent no.I i.e. the office of Employees Provident Fund Organization, Regional Office, Karimnagar. If any person having rights or objections over the PF amount attend before the said court on: 02-05-2024 at 10:30 AM personally or through advocate and file your objections or claims if any, otherwise, the matter will be decided on merits as per law.
By Order of the Senior Civil Judge at Sircilla.
Sd/- A.CHANDRASHEKAR
Advocate
Sircilla. Cell: 9963466261

ఒడిశా టూ వేములవాడ

- మైనర్లతో గంజాయి రవాణా
- వేములవాడలో ఐదు కిలోలు పట్టివేత
- ముగ్గురి అరెస్ట్
- వివరాలు వెల్లడించిన ఎస్పీ అఖిల్‌మహాజన్

వేములవాడ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

వేములవాడ, ఏప్రిల్ 21: ఒడిశా నుంచి వేములవాడకు మైనర్లతో తరలిస్తున్న గంజాయిని చాకచక్యంగా పట్టుకుని, సదరు ముఠా గుట్టురట్టు చేశామని ఎస్పీ అఖిల్‌మహాజన్ పేర్కొన్నారు. వేములవాడ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన వికాస్ ఒడిశా రాష్ట్రానికి చెందిన ఇద్దరు మైనర్ల ద్వారా ఐదు కిలోల గంజాయిని తక్కువ ధరకు తెప్పించి విక్రయించేందుకు సిద్ధమయ్యాడు. ఈ క్రమంలో జగదల్పూర్‌లో ఇద్దరు మైనర్లను కలిశాడు. వారితో గంజాయిని సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో తెప్పించి ఇక్కడ ఎక్కువ ధరకు విక్రయించాలని భావించాడు. ట్రావెల్ బస్సులో వారు కరీంనగర్‌కు చేరుకోగా, అక్కడి నుంచి వేములవాడకు వస్తున్న విషయం పోలీసులకు తెలిసింది. ఈ మేరకు చింతల్‌ఠాణా శివారులో మాటువేసి వారి నుంచి ఐదు కిలోల గంజాయిని స్వాధీ నం చేసుకున్నామని ఎస్పీ తెలిపారు. ఉత్తరప్రదేశ్ చెందిన వికాస్‌కుమార్‌ను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించగా, ఇద్దరు మైనర్లను జువైనల్ హోమ్‌కు తరలించామని ఆయన చెప్పారు. కాగా, గంజాయి విక్రేతలను చాకచక్యంగా పట్టుకున్న వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ అంజయ్య, కానిస్టేబుళ్లు షమీ, గోపాల్, శ్రీనివాస్‌ను ఎస్పీ అభినందించి రివార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, డ్రగ్స్, గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే మెసేజ్ యువర్ ఎస్పీ నంబర్ (6303922572)ను సంప్రదించాలన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, వేములవాడ పట్టణ ఇన్‌చార్జి సీఐ శ్రీనివాస్, ఎస్ఐ అంజయ్య పాల్గొన్నారు.

సీతారామచంద్రస్వామి విగ్రహాల ప్రాణప్రతిష్ఠకు హాజరైన వినోద్

బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్‌ను ఆశీర్వదిస్తున్న వేదపండితులు

కోనరావుపేట, ఏప్రిల్ 21: మల్కపేటలోని బొల్లి గుట్టపై చల్మెడ కుటుంబీకులు శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి సమక్షంలో నిర్వహించారు. ఈ వేడుకకు కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల, హైకోర్టు మాజీ న్యాయమూర్తి, లోకయుక్త చైర్మన్ సీవీ రాములు, కోరుట్ల మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్లు న్యాలకొండ అరుణ, ద్యావ వసంత, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్లు జిందం కళ, రామతీర్థపు మాధవి రాజు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగ య్య, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి లోక బాపురెడ్డి, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, చీటి నర్సింగరావు, గూడూరి ప్రవీణ్, ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్యగౌడ్, జడ్పీటీసీలు, ఎంపీపీలు హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

వివాహ వేడుకలకు హాజరు

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్21: జిల్లా కేంద్రంలోని పద్మనాయక కల్యాణ మండపంలో ఆదివారం బీఆర్ఎస్ నేత అన్నల్‌దాస్ వేణు వివాహ వేడుక జరిగింది. ఈ వేడుకకు కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఇక్కడ జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, రాష్ట్ర నేత చీటి నర్సింగరావు, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి ఉన్నారు.

రైతులను మోసం చేసేందుకే రుణమాఫీ ప్రకటన

వీర్నపల్లిలో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న బండి సంజయ్

వీర్నపల్లి/సిరిసిల్ల రూరల్, ఏప్రిల్21: రైతులను మరోసారి మోసం చేసేందుకే ఆగస్టు 15న రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ నాయకులు ప్రకటిస్తున్నారని బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ స్పష్టంచేశారు. అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదివారం ఆయన మండల కేంద్రంలో పరామర్శించి మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని కల్లాలకు తీసుకొచ్చి పది రోజులు గడుస్తున్న వడ్లను ఎందుకు కొనడంలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వర్షాలు ఉన్నాయనే తెలిసినప్పటికీ ముందస్తు జాగ్రత్తలు ఎందుకు తీసుకోవడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో రైతులు ధాన్యాన్ని రూ.1700కి దళారులకు విక్రయించే పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమే దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తున్నదని మండిపడ్డారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రైతులు తగిన బుద్ధి చెబుతారన్నారు. అదేవిధంగా తంగళ్లపల్లి మండలం తాడూరులోని కాలిన తాటి చెట్లను బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను గీత కార్మికులను అడిగి తెలుసుకున్నారు.

బుగ్గరాజేశ్వరతండాలో నూతన కమిటీని అభినందిస్తున్న నాయకులు

చిత్తశుద్ధితో పనిచేయాలి

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 21: పార్టీ దిశానిర్దేశం చేసిన కార్యక్రమాలను అమలు చేసేందుకు చిత్తశుద్ధితో పని చేయాలని జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు సూచించారు. ఆదివారం బుగ్గరాజేశ్వరతండాలో బీఆర్ఎస్ గ్రామశాఖ నూతన అధ్యక్షుడిగా గుగులోత్ సురేశ్‌ను నియమించారు. ఇక్క డ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, నాయకులు అజ్మీరా తిరుపతినాయక్, పిల్లి కిషన్, అజ్మీరా దేవేందర్, బాల్‌సింగ్, కాలునాయక్, ఈరామన్, నాజం, రాములు, దేవయ్య, రూప్లానాయక్, అజ్మీరా, అమృత్‌లాల్, రమేశ్, మహేశ్, తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీలో వార్షికోత్సవం

చందుర్తి, ఏప్రిల్ 21: బండపల్లి, రామన్నపేట గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో వార్షికోత్సవాలు నిర్వహించారు. చిన్నారులు ఆటపాటల ద్వారా అలరించారు. ప్రతి సంవత్సరం అంగన్ వాడీ కేంద్రంలో విద్యా సంవత్సరం ముగింపు సందర్భంగా వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు టీచర్లు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రంలో నృత్యం చేస్తున్న చిన్నారులు

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

రుద్రంగి, ఏప్రిల్21: మండల కేంద్రంలో రామాలయ నిర్మాణానికి హనుమాన్ మాలాదారులు, నిర్మాణ నిర్వహణ కమిటీ సభ్యులు, నాయకులు ఆదివారం శంకుస్థాపన చేశారు. జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, ఎంపీటీసీ మంచె లావణ్య–రాజేశం, ఆలయ కమిటీ చెర్మన్ కొమురె శంకర్, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత హాజరై పూజలు చేశారు. గ్రామస్తులు, దాతలు సహకరించాలని వారు కోరారు.

25న మహనీయుల జయంత్యోత్సవ సభ

ఇల్లంతకుంట, ఏప్రిల్ 21: ఈ నెల 25న మహనీయుల జయంత్యోత్సవ సభను పురస్కరించుకుని ఆదివారం పెద్దలింగాపూర్‌లో ప్రచార రథాన్ని ప్రారంభించామని కమిటీ చైర్మన్ సావనపెల్లి రాకేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహనీయులు చేసిన పనులు, సేవా కార్యక్రమాలు, త్యాగాలను భవిష్యత్‌తరానికి తెలియజేసే బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నారం నర్సయ్య, అంబేద్కర్ సంఘం మండలాధ్యక్షుడు తడుకపెల్లి భూమయ్య, నాయకులు బాలరాజు, అనిల్, లింగం, శంకర్, లింగన్న, రవి, రాజు, సత్యం, తదితరులుఉన్నారు.

తలంబ్రాల బుకింగ్ గడువు పొడిగింపు

తెలంగాణచౌక్, ఏప్రిల్ 21: టీఎస్ ఆర్టీసీ లాజిస్టిక్ ద్వారా భద్రాద్రి సీతారాముల కల్యాణ తలంబ్రాల బుకింగ్ గడువును ఈ నెల 25వరకు పొడిగించారని కరీంనగర్ రీజియన్ లాజిస్టిక్ ఏటీఎం సదాశివ్ శనివారం తెలిపారు. భక్తులు తలంబ్రాల కోసం లాజిస్టిక్ కౌంటర్లు, ఆన్‌లైన్, ఏజెంట్ల వద్ద రూ.151 చెల్లించి బుకింగ్ చేసుకోవచ్చన్నారు. బుకింగ్ చేసుకున్న భక్తులకు ఈనెల 28తర్వాత వారు ఇచ్చిన చిరునామాకు తలంబ్రాల ప్యాకెట్లను ఏజెంట్ల ద్వారా పంపించనున్నట్లు తెలిపా రు. కాగా, కరీంనగర్ రీజియన్ పరిధిలో ఇప్పటి వరకు 2వేల మంది తలంబ్రాలను బుకింగ్ చేసుకున్నట్లు వెల్లడించారు.

ఉమా బాలచందర్ సేవలు ఎనలేనివి

ఉమాబాలచందర్‌ను సత్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

వేములవాడ, ఏప్రిల్ 21: ఉపాధ్యాయినిగా, ఉద్యమ సంఘ నాయకురాలిగా వేములవాడ పట్టణంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయినిగా దేవరాజు ఉమా బాలచందర్ చేసిన సేవలు వెలకట్టలేనివని టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ కుమా ర్ కొనియాడారు. పట్టణంలోని భీమేశ్వర గార్డెన్స్‌లో ఆదివారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు ఉమాబాలచందర్ రాజు ఆత్మీయ సమ్మేళన ఉద్యోగ విరమణ కార్యక్రమానికి సంఘం నాయకులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారి లింగ య్య, టీఎన్ జీవోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, టీపీటీఎఫ్ జిల్లా బాధ్యులు భూపాల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, రామనాథ రెడ్డి, పూరెళ్ల రవీందర్, పంజాల వెంకటేశ్వర్లు, మండలశాఖ బాధ్యులు తిరుపతి, అంజయ్య, కృష్ణ, శ్రీనివాస్, రామచంద్రం, శ్రీధర్, సంతోష్, సంజయ్‌కుమార్, బాలరాజు, ప్రసాద్, రజినీరాణి, చక్రపాణి, నాయకులు, ఎంఈవో బన్నాజీ హాజరయ్యారు.

బీసీ ఏలో చేర్చవద్దు'

తెలంగాణచౌక్, ఏప్రిల్ 21: ముదిరాజ్ కులస్తులను బీసీ ఏ చేర్చవద్దని తెలంగాణ రజక సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పూసాల సంపత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని సంఘ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, అత్యంత వెనుబడిన కులాలను మాత్రమే బీసీ ఏలో చేర్చారని, ఇతర కులాలను సైతం ఇందులో చేరిస్తే ఈ కేటగిరీలోని కులాలకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటు అడిగే నైతికత లేదు

శంకరపట్నం, ఏప్రిల్ 21: ఆరు గ్యారెంటీల అమలులో విఫలమైన కాంగ్రెస్ నాయకులు ఏ ముఖం పెట్టుకుని పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలను ఓట్లు అడుగుతారని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకులు ఓటు అడిగే నైతికత కోల్పోయారన్నారు. తెలంగాణ, కర్ణాటక పేరు చెప్పి పాంచ్ న్యాయ్ పేరుతో కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలను మోసం చేయ చూస్తున్నదన్నారు. వారి ఆటలు సాగవన్నారు.

వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు అందజేస్తున్న విద్యార్థులు

వృద్ధాశ్రమాన్ని సందర్శించిన విద్యార్థులు

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 21: ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా తంగళ్లపల్లి మండలం జిల్లెల్లలోని వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఆదివారం మండెపల్లి శివారులోని ప్రభుత్వ వయోవృద్ధాశ్రమాన్ని సందర్శించారు. వృద్ధుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని వారికి పండ్లు, దుప్పట్లు అందజేశారు. ఇక్కడ ప్రోగ్రాం అధికారులు అరుణ్‌బాబు, భవ్యశ్రీ, విద్యార్థులు ఉన్నారు.

యువతి పెండ్లికి సాయం

ముస్తాబాద్, ఏప్రిల్21: చీకోడులో పోతిరెడ్డి నారాయణ–బాలలక్ష్మి దంపతుల కూతురు పెండ్లికి ఎంపీపీ జనగామ శరత్ రావు వితరణ చేసిన పుస్తెమట్టెలను ఆదివారం స్థానిక నాయకులు అందజేశారు. అలాగే ముదిరాజ్ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో రూ.5,116, ముస్తాబాద్ బీఆర్ఎస్ యువజన నాయకుడు నవాజ్ తన బర్త్‌డే సందర్భంగా రూ.3వేలు అందించారు. ఇక్కడ ఎంపీటీసీ పడిగె సవిత, నాయకులు ఆంజనేయులు, కొప్పు లక్ష్మణ్, పడిగో లక్ష్మీనరసింహ, సాయిలు, మల్లేశ్ ఉన్నారు.

నారాయణ దంపతులకు పుస్తెమట్టెలు అందజేస్తున్న నాయకులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కోనరావుపేట, ఏప్రిల్ 21: మండల కేంద్రలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు (2001–02లో ఎస్సెస్సీ బ్యాచ్) సమావేశమయ్యారు. తరగతి గదుల్లో నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మా నించారు. ఆటపాటలతో రోజంతా ఉత్సాహంగా గడిపారు.

కోనరావుపేటలో సమావేశమైన పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K ఏజెంట్ కమీషన్. 6K. Ph: 9640258899, 9640468899.
NT-311831-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194